అభివృద్ధికి మారు పేరు నిజామాబాద్

- అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా
- నగరంలోని పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నగరంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా, మేయర్ నీతూకిరణ్

నిజామాబాద్‌నాగారం: నగరంలో గత 60ఏళ్లలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు, పనులు కేవలం 9ఏళ్లలో చేసి చూపించామని, అభివృద్ధికి మారుపేరుగా నిజామాబాద్ నిలిచిందని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా తెలిపారు. నగరంలోని పలు డివిజన్‌లల్లో శనివారం ఆయన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, భూమిపూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగర ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు సమీకృత మార్కెట్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రతి డివిజన్ అభివృద్ధికి రూ. 1కోటి చొప్పున నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. అలాగే వర్ని చౌరస్తాలో భక్త గణేష్ మండలిని, వాల్మీకి గణేష్ మండలిని సందర్శించి పూజలు నిర్వహించారు. మేయర్ దండు నీతూకిరణ్, నాయకులు జగత్‌రెడ్డి, గంగమణి, శంకర్, రాజేందర్, మీసాల శ్రీనివాస్, ఏలేటి సిద్ధార్థ్, సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నారాయణ, ఆకాష్, బట్టు రాఘవేందర్, కనకం సుధ, సదానంద్, నరేందర్, సంజయ్ ప్రవీణ్, రషీద్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక..

నిజామాబాద్ నగరంలోని పెయింటర్స్ అసోసియేషన్ సభ్యులు శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా తన క్యాంపు కార్యాలయంలో వారికి పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. నాయకులు సిర్పరాజు, దండు శేఖర్, సూదం రవిచందర్, కాశపోగు అనిల్, సంజీవ్‌గౌడ్, నర్సింలు, రమేశ్ పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుడికి ఘనమైన పూజలు




డిచ్‌పల్లిలో అన్నదానం నిర్వహిస్తున్న గణేశ్ మండలి నిర్వాహకులు.. సిరికొండలో..




నగరంలో గణేశ్ మండపం వద్ద పూజలు చేస్తున్న భక్తులు.. కుంకుమార్చనలు నిర్వహిస్తున్న మహిళలు

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం పలు గణేశ్ మండపాల వద్ద ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, హోమాలు, అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలోని వినాయక్‌నగర్, ప్రగతినగర్, నాందేవాడలోగల పలు మండపాల వద్ద బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధన్‌పాల్ మాట్లాడుతూ.. గణేశ్ శోభాయాత్ర వెళ్లే రోడ్లు దారుణంగా ఉన్నాయని, రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని అధికారులను కోరారు. గణేశ్ మండపాల వద్ద ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని నిర్వాహకులకు సూచించారు. నగరశివారులోని ఆర్యనగర్, బోర్గాం(పి) గ్రామాల్లోగల వినాయక మండపాలను ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా మండపాల నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. నగరంలోని పలు గణేష్ విగ్రహాలను అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వహకులు ఆయనను సన్మానించారు. మేయర్ నీతూకిరణ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




నగరంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న ధన్‌పాల్.. శ్రీనగర్ కాలనీలో దీపారాధన




నగరంలో ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డిని, ఎమ్మెల్యే బిగాలను సన్మానిస్తున్న గణేశ్ మండలి నిర్వాహకులు

క్లుప్తంగా

విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి



డిచ్‌పల్లి: అధ్యాపకులు చెప్పే పాఠాలు బాగా అర్థం చేసుకుని, మంచి మార్కులు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి (డీఐఈవో) రఘురాజ్, తహసీల్దార్ రాజేందర్ సూచించారు. డిచ్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన ఫ్రెషర్స్‌డే వేడుకలకు వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. పట్టుదలతె చదువుకుని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ చంద్రవిఠల్, అధ్యాపకులు విజయ, నారాయణ, అర్చన, మురళి, తిరుపతి, ప్రవీణ్, సుజాత, శ్రీలక్ష్మీ, సదానంద్ పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలో చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న తమకు ఉద్యోగభద్రత కల్పించాలని ఔట్‌సోర్సింగ్ సిబ్బంది డిమాండ్ చేశారు. ఈమేరకు వారు చేపట్టిన నిరసన కార్యక్రమాలు శనివారం ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు బట్టు సురేష్, బికోజీ, నరేష్, రవీందర్‌నాయక్, సుధీర్, సతీష్, గులాబ్, బబ్లు, మంగ, మౌనిక, ఆసిఫ్, సాయి, గంగాధర్, రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



నిజామాబాద్‌రూరల్: మహిళలు స్త్రీనిధి రుణాలు సద్వినియోగం చేసుకోని ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఏపీఎం మహేష్ తెలిపారు. మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య భవనంలో శనివారం 17వ సమాఖ్య మహాసభ నిర్వహించారు. ఈసందర్భంగా ఏంపీఎం మహేష్ గతేడాది ఆదాయ, వ్యయాలను చదివి వినిపించారు. అంతకు ముందు వైస్ ఎంపీపీ అన్నం సాయిలును సంఘ సభ్యులు సన్మానించారు. సమాఖ్య ప్రతినిధులు, వివిధ మండలాల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నమ్మొద్దు



ఇందల్వాయి: అమలు కాని హామీలను ప్రకటిస్తూ మోసం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నమ్మొద్దని కాంగ్రెస్ రూరల్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ డా.భూపతిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని డొంకల్, గౌరారం, జీకేతండాలో శనివారం ఆయన గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు డిక్లరేషన్‌లను పక్కాగా అమలు చేస్తామని అన్నారు. నాయకులు నవీన్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, కర్నం మోహన్, ఒడ్డెరాజు, నరేష్, నారాయణ, గంగవ్వ పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవాపై అవగాహన



నిజామాబాద్‌నాగారం: వర్నిరోడ్‌లోని ఓయాసీస్ స్కూల్‌లో శనివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంపై విద్యార్థులకు మున్సిపల్‌శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కార్యదర్శి శ్రీపాద పాల్గొని, మాట్లాడారు. స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. టౌన్‌ప్రాజెక్టు ఆఫీసర్ రమేష్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్రీకాంత్, ఎన్వరల్‌మెంట్ ఇంచార్జీ శివరంజని, విద్యార్థులు పాల్గొన్నారు.

అనాథలకు అన్నదానం

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరంలోని భరోసా ఫౌండేషన్‌లో అనాథ పిల్లలు, వృద్ధులకు శనివారం మోపాల్‌కు చెందిన అంగలి వంశీరెడ్డి తన జన్మదినం సందర్భంగా భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. అలాగే నగరంలోని ప్రధాన కూడళ్లలో యాచకులు, అనాథలకు ఫుడ్‌ప్యాకెట్లు అందించాడు.

అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి

- రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే

ధర్పల్లి: రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తోందని ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. నగరంలోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం ఆయన మండలంలోని చల్లగరిగే గ్రామానికి చెందిన వడ్డెర, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ.5లక్షలు, చర్చి ప్రహరీ నిర్మాణానికి రూ.3లక్షల ప్రొసీడింగ్ పత్రాలను కుల సంఘాల సభ్యులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటోందన్నారు. అలాగే రామడుగును నూతన మండలంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. వైస్ ఎంపీపీ కల్లెడ నవీన్, నాయకులు మహిపాల్, మురళి తదితరులు ఉన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్ల పరిశీలన

ఇందల్వాయి: ఇందల్వాయి గ్రామంలో నిర్మించిన 48 డబుల్ బెడ్‌రూం ఇళ్లను శనివారం ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఆర్అండ్‌బీ అధికారులతో కలిసి పరిశీలించారు. పనులను తొందరగా పూర్తి చేయాలని నిర్వాహకులకు సూచించారు. గ్రామంలో అర్హులైన వారికి ఇళ్ల పంపిణీ త్వరలోనే చేస్తామని ఆర్టీసీ చైర్మన్ అన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ సంబరి మోహన్, ఎంపీపీ రమేష్‌నాయక్, వైస్‌ఎంపీపీ అంజయ్య, సర్పంచ్ సత్తెమ్మ, దాసు, ఎంపీటీసీలు సుధాకర్, దాసు, బాపురావు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



ధర్పల్లి: మారుమూల ప్రాంతాల్లోని పల్లెల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నగేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని రామడుగులో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్ని రోజుల క్రితం నిర్వహించిన గడపగడపకు కాంగ్రెస్ ప్రచారంలో రామడుగును మండలంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతోనే హుటాహుటిన రాష్ట్ర ప్రభుత్వం మండలంగా ప్రకటించిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. అనంతరం గ్రామంలోని వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. నాయకులు శ్రీనివాస్, ఆర్మూర్ బాలరాజ్, యాదగిరి, రవి, ఇబ్రహీం, గంగారెడ్డి, మల్లేష్, నవీన్ పాల్గొన్నారు.

నిరుద్యోగులతో బీఆర్ఎస్ ప్రభుత్వం చెలగాటం



ఖలీల్‌వాడి/జక్రాన్‌పల్లి: రెండుసార్లు గ్రూపు–1 పరీక్ష రద్దు కావడంతో నిరుద్యోగులతో బీఆర్ఎస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని జిల్లా సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు గోర్త రాజేందర్ అన్నారు. నగరంతోపాటు జక్రాన్‌పల్లిలో శనివారం ఆయన వేర్వేరుగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రూప్ 1పరీక్షను మళ్లీ హైకోర్టు రద్దు చేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. టీఎస్‌పీఎస్సీ పాలకమండలి బాధ్యత వహిస్తూ పాలకమండలిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువకులు ఆధైర్య పడవద్దని రాబోయే మూడు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని నిరుద్యోగులకు అండగా ఉంటుదన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలలో పారదర్శకతను ప్రదర్శిస్తుందన్నారు. ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వేసి పకడ్బందీగా పరీక్షలను నిర్వహిస్తామన్నారు.

పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిసిన రాజేందర్



పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కాంగ్రెస్ నేత గోర్త రాజేందర్

ఢిల్లీలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని శనివారం ఆర్మూర్ కాంగ్రెస్ నేత, జిల్లా సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు గోర్త రాజేందర్ కలిశారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీసీలు అధికంగా ఉన్న ఆర్మూర్ నియోజకవర్గం నుంచి అవకాశం కల్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన రేవంత్‌రెడ్డి పార్టీ కార్యక్రమాలను మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

28 నుంచి మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె

ఖలీల్‌వాడి: తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఈనెల 28నుంచి రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్దన్ పేర్కొన్నారు. ఈమేరకు వారు శనివారం నిజామాబాద్, ఎడపల్లి, రెంజల్, మండలాల ఎంఈవోలకు సమ్మె నోటీసును అందజేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వనందున ఈనెల 28నుంచి సమ్మె యథాతథంగా కొనసాగుతుందన్నారు. కార్మికులందరూ పెద్దఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు సురేందర్ రెడ్డి, పర్వవ్వ, కనకయ్య, నాగమణి, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి వినతి..



సిరికొండ: మండలకేంద్రంలో శనివారం ఎండీఎం కార్మికులు అంబేడ్కర్ విగ్రహనికి వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టీయు జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, సాయారెడ్డి, కార్మికులు ఎర్రన్న, రాజనర్సు, లక్ష్మీ, ప్రమీల, లక్ష్మణ్, బుచ్చవ్వ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు



ధర్పల్లి: మండల కేంద్రంలోని సత్యసాయి సదన్‌లో శనివారం ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్ హైదరాబాద్ వారి సౌజన్యంతో శ్రీ సత్యసాయి సేవా సంస్థలు తెలంగాణ మహిళ విభాగం ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. మెడికల్ విభాగం ఇన్‌చార్జి భాస్కరరావు, జిల్లా సత్యసాయి సేవాసమితి అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా మహిళా విభాగం ఇన్‌చార్జి పుష్పలత, చిలుక శంకర్, గంగాధర్, మోతే రాజన్న, జ్యోతి పాల్గొన్నారు.

విద్యార్థులకు జ్యామెట్రీ బాక్సుల పంపిణీ



నిజామాబాద్‌రూరల్: మల్కాపూర్(ఎం) మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం శ్రీరామ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు జ్యామెట్రీ బాక్స్‌లను పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షుడు శ్రీనివాస్, రామ్మోహన్, రమేశ్, నగేశ్, వేణు రజనీ, శేఖర్ పాల్గొన్నారు.

మంచాల జ్ఞానేందర్‌గుప్తాకు సన్మానం



ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రంలోని మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జ్ఞానేందర్‌గుప్తాను శనివారం ఖైరతాబాద్ గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానం చేశారు. ఈసందర్భంగా జ్ఞానేందర్ మాట్లాడుతూ.. ప్రజలకు సేవా చేయడంతోనే ఈ అవకాశం వచ్చిందన్నారు.

ఇద్దరిపై కేసు నమోదు

ఖలీల్‌వాడి: నగరంలోని నటరాజ్ థియేటర్ దగ్గర మద్యం దుకాణం వద్ద జరిగిన గొడవలో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు శనివారం తెలిపారు. థియేటర్ వద్ద ఆటో ఓ యువకుడికి తగలడంతో ఆటోవాలాను ముగ్గురు యువకులు చితకబాదారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని ఇరువురిని పోలీసులు స్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

రక్తదాన శిబిరం



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని నిషిత డిగ్రీ కళాశాలలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో పలువురు విద్యార్థులు రక్తదానం చేశారు. జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ ఆంజనేయులు, కళాశాల చైర్మన్ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి చేయూత



నిజామాబాద్‌నాగారం: నవీపేట మండలం దర్యాపూర్‌కు చెందిన సిద్దార్థ్ అనే పేద విద్యార్థికి హెల్ప్ టు అదర్స్ సంస్థ వ్యవస్థాపకురాలు శ్రీలత ఆధ్వర్యంలో శనివారం రూ.15వేలు అందించారు. అమెరికాలో ఉద్యోగం చేస్తున్న సతీష్ అనే వ్యక్తి నగదు సమకూర్చారని సంస్థ ఇండియా ప్రతినిధి జిల్కర్ విజయానంద్ తెలిపారు. సంస్థ ప్రతినిధులు రాజశేఖర్, లావణ్య, గంగాదాస్ పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



నిజామాబాద్‌నాగారం: నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో శనివారం ఆశా వర్కర్ల సమ్మెకు సంబంధించిన కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. ఆశా వర్కర్లు సెప్టెంబర్ 25నుంచి చేపట్టనున్న నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. నాయకులు సుకన్య, లావణ్య, అంబికా, ధనలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులకు రాగి జావా పంపిణీ

సాక్షి ఎఫెక్ట్..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరశివారులోని బోర్గాం (పి) జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం విద్యార్థులకు రాగి జావా పంపిణీ చేశారు. కాలం చెల్లిన రాగి పిండి సరఫరా కావడంతో గత పది రోజులుగా విద్యార్థులకు రాగి జావాను నిలిపేశారు. 'సాక్షి'లో వచ్చిన కథనానికి విద్యాశాఖ అధికారులు స్పందించి తాజా రాగిపిండిని పాఠశాలకు సరఫరా చేశారు. దీంతో శనివారం నుంచి రాగి జావాను అందజేశారు. రాగి జావాను అందజేయడంపై విద్యార్థులు సంతోషం వ్యక్తంచేశారు.

సమాచారం..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని డీ–2 సెక్షన్(తిలక్‌గార్డెన్) పరిధిలో విద్యుత్ లైన్‌ల మరమ్మతుల కారణంగా నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్–2 ఏడీఈ తోట రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. గణేష్ ఉత్సవాల్లో భాగంగా ర్యాలీ సజావుగా జరగడానికి మరమ్మతులు చేస్తున్నట్లు తెలిపారు. నగరంలోని దేవిరోడ్ చౌరస్తా, గాంధీచౌక్, నెహ్రూపార్కు, వీక్లీమార్కెట్, పూసలగల్లీ, కసాబ్‌గల్లీల్లో ఆదివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,000	వెండి (కిలో)	77,000
22 క్యారెట్స్	56,240	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	30	50
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	20	40	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	17	30
చిక్కుడుకాయ	50	70	గోబిగడ్డ	15	30
కాకరకాయ	25	50	గోబిపువ్వు	25	50
వంకాయ	40	60	బీట్‌రూట్	35	60
పాలకూర	50	70	కరివేపాకు	40	60
మెంతికూర	50	70	చామగడ్డ	40	60
కొత్తిమీర	50	70	గోరుచిక్కుడు	35	50
పుదీనా	50	70	చిక్కుడుకాయ	70	90
క్యాప్సికం	25	50	– సుభాష్‌నగర్		

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 జవాన్(తెలుగు)- 10.10,1.20,7.30, మార్క్ ఆంటోని(తెలుగు)-4.30
- స్క్రీన్-2 సప్త సాగరాలు దాటి(తెలుగు)-10.30, 4.30, 10.30; మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి -1.30 7.30
- స్క్రీన్-3 వారెవ్వా జతగాళ్లు (తెలుగు)-10.20; 7/జీ బృందావన కాలనీ(తెలుగు)-1.20,7.30; జవాన్(హిందీ)- 4.30; మార్క్ ఆంటోని(తెలుగు)-10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 జవాన్(హిందీ)- 11.30,3.05,6.40, 10.15
- స్క్రీన్-2 7/జీ బృందావనకాలనీ(తెలుగు)-12.30, 10.20; మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి -4.00; మార్క్ ఆంటోని(తెలుగు)-7.10
- స్క్రీన్-3 నచ్చినవాడు(తెలుగు)-11.00; మట్టికథ(తెలుగు)-2.00; ది నన్-2(ఇంగ్లీష్)- 4.10; ఖుషి(తెలుగు)- 6.45; మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి(తెలుగు)- 10.10
- స్క్రీన్-4 మార్క్ ఆంటోని(తెలుగు)-1.25; అష్టదిగ్బంధనం(తెలుగు)-4.35; టీటర్(తెలుగు)-7.30
- దేవి 7/జీ బృందవన్ కాలనీ-11.00,9.00; మార్క్ ఆంటోని(తెలుగు)-2.15,6.15
- నటరాజ్ జవాన్(హిందీ)
- లలితామహల్ మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి
- విజయ్ జవాన్(తెలుగు)

అంగన్‌వాడీల డిమాండ్లు నెరవేర్చాలి



నగరంలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

ఖలీల్‌వాడి/జక్రాన్‌పల్లి/నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే తమ డిమాండ్లను నెరవేర్చాలని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు డిమాండ్ చేశారు. ఈమేరకు నగరంలోని ధర్నాచౌక్‌లో వారు చేపట్టిన సమ్మె శనివారం కొనసాగింది. ఈసందర్భంగా బైఠాయించి, ధర్నా చేపట్టారు. సమ్మెకు సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ మద్దతు తెలిపి, మాట్లాడారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలన్నారు. యూనియన్ జిల్లా కార్యదర్శి స్వర్ణ, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.